క్లుప్తంగా

రీసర్వేను వేగవంతం చేయండి

జేసీ శ్యాంప్రసాద్



పెదకూరపాడు: జగనన్న శాశ్వత భూహక్కు–భూరక్ష రీసర్వేని వేగవంతం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ ఆదేశించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో రీ సర్వేపై సమీక్ష సమావేశం శనివారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కౌలు రైతులకు కౌలు కార్డు అందించాలని కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ క్షమారాణి, డెప్యూటీ తహసీల్దార్ నిర్మలకృష్ణ పాల్గొన్నారు.

భూములు కోల్పోయే రైతులకు మేలు చేయాలి

సత్తెనపల్లి: జాతీయ రహదారి 167 ఏజీ (పేరేచర్ల–కొండమోడు) రహదారి విస్తరణలో భాగంగా భూములు కోల్పోయే రైతులకు మేలు జరిగేలా చూడాలని రైతు సంఘ నాయకుడు గద్దె చలమయ్య కోరారు. పట్టణంలోని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కార్యాలయంలో శనివారం రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబుకు వినతిపత్రం అందజేశారు. చలమయ్య మాట్లాడుతూ జాతీయ రహదారి విస్తరణలో సత్తెనపల్లి మండలంలో భూములు కోల్పోతున్న రైతులు ఇప్పటికే పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్‌ను కలిసి వివరించి మహజరు ఇవ్వటం జరిగిందన్నారు. ప్రభుత్వ పరంగా భూములు కోల్పోయే రైతులకు మేలు చేసేలా చూడాలని మంత్రి అంబటి రాంబాబును కోరామన్నారు. ఆయన సానుకూలంగా స్పందించారన్నారు. ఆయనతో పాటు సీనియర్ న్యాయవాది చలువాది చిన్న సత్యనారాయణ, రైతులు ఉన్నారు.

ఎస్‌ఐ భార్య ఆత్మహత్య

రాజుపాలెం: పోలీస్ క్వార్టర్స్‌లో ఎస్‌ఐ భార్య ఫ్యానుకు ఉరేసుకొని మృతి చెందిన ఘటన శనివారం చోటుచేసుకుంది. వివరాలు.. ఎం.నారాయణ మూడునెలల క్రితం బదిలీపై ఇక్కడకు వచ్చారు. కుటుంబంతో క్వార్టర్స్‌లో నివాసముంటున్నారు. బెడ్‌రూంలోని ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. పక్కగదిలో ఉన్న ఎస్‌ఐ అనుమానం వచ్చి తలుపుతీసుకొని లోపలికి వెళ్లేసరికి ఫ్యానుకు వేలాడుతూ కనిపించింది. పిడుగురాళ్లలోని ప్రైవేటు హాస్పటల్‌కు తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. కేసు నమోదు కాలేదు. వారికి రెండేళ్ల కుమారుడు, ఏడాది వయస్సు ఉన్న కుమార్తె ఉన్నారు.

ఫ్యామిలీ డాక్టర్ సేవలు సమర్థంగా అందించాలి



పెదకూరపాడు: గ్రామాలలో పేదలకు అందించే ఫ్యామిలీ డాక్టర్ సేవలను మరింత సమర్థంగా అందించాలని పల్నాడు జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి శోభారాణి ఆదేశించారు. శనివారం మండలపరిధిలోని గారపాడు గ్రామంలో నిర్వహిస్తున్న ఫ్యామిలీడాక్టర్ కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యక్రమంలో 75 త్యాళ్లూరు పీహెచ్‌సీ వైద్యాధికారి వెలుగొండారెడ్డి, ఏఎన్‌ఎం కోటమ్మ, శిరీష్‌కుమార్, ఎంఎల్‌హెచ్‌పీ ప్రభావతి, యేసమ్మ పాల్గొన్నారు.

వృద్ధులకు కంటి పరీక్షలు

ఇరుకుపాలెం(ముప్పాళ్ల): వృద్ధులకు కంటి పరీక్షలు నిర్వహించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి జి.శోభారాణి చెప్పారు. మండలంలోని ఇరుకుపాలెంలో కంటివెలుగు 3వ దశ కార్యక్రమాన్ని శనివారం పరిశీలించారు. గ్రామంలో అరవై సంవత్సరాలు దాటిన వారు 160 మంది ఉన్నట్లుగా సర్వేలో నిర్ధారించారని, మిగిలిన వారికి కూడా కంటి పరీక్షలు పూర్తి చేయాలన్నారు. అలాగే వర్షాకాలం ఆరంభం కావటంతో గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గర్భిణులకు అందించే వ్యాక్సిన్ సక్రమంగా అందించాలని కోరారు. కంటి వైద్య నిపుణులు మధుబాబు, హెల్త్ సూపర్‌వైజర్ పీటర్ డేమియన్, శ్రీధర్‌రెడ్డి, ఏఎస్ఎమ్ శాంతకుమారి, సీహెచ్‌ఓ శిరీష పాల్గొన్నారు.

పేదల గుండె చప్పుడు వైఎస్సార్

- మంత్రి అంబటి రాంబాబు
- ఘనంగా రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు

సత్తెనపల్లి: పేదల గుండెచప్పుడు, సంక్షేమ పథకాల బ్రాండ్ అంబాసిడర్ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి అని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు కొనియాడారు. జనహృదయనేత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతి శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో వైఎస్సార్ విగ్రహా ప్రతిమకు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం 13వ వార్డులో పార్కు వద్ద ఉన్న విగ్రహానికి, గ్రంథాలయం, తాలూకా సెంటర్, రైల్వే గేట్ వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ కార్యాలయంలో భారీ కేక్, తాలూకా వద్ద కేక్ కట్ చేసి నాయకులకు పంపిణీ చేశారు. ఏరియా వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. మంత్రి అంబటి మాట్లాడుతూ వైఎస్సార్ ప్రజల హృదయాలలో సుస్థిరంగా నిలిచి పోయారని చెప్పారు. ఆయన తనయుడు యువ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వందడుగులు ముందుకేసి పారదర్శక, సంక్షేమ, సుపరిపాలనను అందిస్తున్నారని కొనియాడారు. వైఎస్సార్‌ను పేదల సీఎంగా నిలబెట్టింది ఆయన అమలు చేసిన సంక్షేమ పథకాలేనన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకుడు పక్కాల సూరిబాబు, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు చర్లంచర్ల సాంబశివరావు, వైస్ చైర్మన్లు షేక్ నాగూర్ మీరాన్, రమావత్ కోటేశ్వరావు నాయక్, ఏఎంసీ చైర్మన్ పెండెం బాబురావు, కోఆప్షన్ మెంబర్ షేక్ మౌలాలి, సత్తెనపల్లి రూరల్ మండల కన్వీనర్ రాయపాటి పురుషోత్తం రావు, పల్నాడు జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు అచ్యుత శివప్రసాద్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు చిలక జైపాల్, ధూళిపాళ్ల సొసైటీ చైర్మన్ నల్లబోతు శివనారాయణ, బండి మల్లికార్జునరెడ్డి, ఆకుల శివయ్య పాల్గొన్నారు.

ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం

సత్తెనపల్లి: మరణం లేని జననం దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డిది అని, ఆయన ప్రజల హృదయాలలో సుస్థిర స్థానం పొందారని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలం రామకృష్ణాపురంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఏపీ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతిని పురస్కరించుకొని సత్తెనపల్లి రూరల్ మండల కన్వీనర్ రాయపాటి పురుషోత్తమరావు ఆధ్వర్యంలో పుస్తకాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ పేద వర్గాల విద్యాభివృద్ధి కోసం సంకల్పసిద్ధితో ఆలోచించి ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని ప్రవేశపెట్టిన మహనీయుడు వైఎస్సార్ అన్నారు. ఈ పథకంతో ఎంతోమంది పేదలు నాణ్యమైన, మెరుగైన ఉన్నత విద్యను అభ్యసించారని గుర్తు చేశారు. తొలుత వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఉమ్మడి గుంటూరు జిల్లా బీఆర్ అంబేడ్కర్ ఏపీ ఎస్‌డబ్ల్యూఆర్ఎస్ పాఠశాలల సమన్వయకర్త పద్మజ మాట్లాడారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకుడు పక్కాల సూరిబాబు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పెండెం బాబూరావు, చాబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు చల్లంచర్ల సాంబశివరావు, కోఆప్షన్ మెంబర్ షేక్ మౌలాలి, మున్సిపల్ వైస్ చైర్మన్ నాగూర్ మీరాన్, రాష్ట్ర రైతు సలహా మండలి సభ్యులు కళ్ళం విజయభాస్కర రెడ్డి, పల్నాడు జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు అచ్యుత శివప్రసాద్, ఎస్సీ సెల్ అధ్యక్షులు చిలకా జైపాల్, మండల ఎస్సీ సెల్ నాయకులు యలమంద, యూనస్, వెలుగూరి శరత్, బాలికల కళాశాల ప్రిన్సిపాల్ శైలజ, బాలుర కళాశాల ప్రిన్సిపాల్ జాన్సన్ పాల్గొన్నారు.

మహానేత వైఎస్సార్‌కు ఘన నివాళి

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు పట్టణంలోని వివిధ వార్డుల్లో, మండలంలోని అన్ని గ్రామాల్లో శనివారం ఘనంగా నిర్వహించారు. సత్తెనపల్లి మండలం ధూళిపాళ్ల గ్రామంలో పార్టీ సత్తెనపల్లి మండల కన్వీనర్ రాయపాటి పురుషోత్తంరావు ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అన్నసంతర్పణ నిర్వహించారు. కంకణాలపల్లిలో వైఎస్సార్ జయంతి వేడుకలు రైతు భరోసా కేంద్రంలో నిర్వహిచారు. కార్యక్రమంలో నాయకులు గొడుగుల సుబ్బారావు, సర్పంచి చెరుకూరి వన్నూరు, ఎంపీటీసీ సభ్యురాలు నిత్యా ప్రియదర్శిని పాల్గొన్నారు. గన్నెపూడిలో కాశిమాల ఓబయ్య సారథ్యంలో కేకు కట్ చేసి వైఎస్సార్ విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. సత్తెనపల్లి మండలం కొమెరపూడి, కంటెపూడి, కట్టావారిపాలెం, నందిగామ, గుడిపూడి, పెద్దమక్కెన, గుజ్జర్లపూడి, భట్లూరు, అబ్బూరు, కట్టమూరు, రెంటపాళ్ల, పాకాలపాడు, దీపాలదిన్నెపాలెం, భృగుబండ, కందులవారిపాలెం, ఫణిదం, బీమవరం,లక్కరాజు గార్లపాడు తదితర గ్రామాల్లో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గుడిపూడిలో అన్నసంతర్పణ నిర్వహించారు. కార్యక్రమంలో జేసీఎస్ మండల ఇన్‌చార్జి బొంతు వెంకటరెడ్డి పాల్గొన్నారు. వైఎస్ఆర్ జయంతి వేడుకలను పురస్క రించుకొని సత్తెనపల్లి పట్టణంలోని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కార్యాలయంలో వెలుగూరి శరత్ బాబు ఆధ్వర్యంలో కలాం చేయూతలో భాగంగా మంత్రి అంబటి రాంబాబు ఒక మహిళకు కుట్టుమిషన్, వికలాంగుడికి ట్రైసైకిల్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు పక్కాల సూరిబాబు, పెండెం బాబూరావు, అచ్యుత శివప్రసాద్, జూపల్లి పాల చామర్తి ఆంజనేయులు, ఉల్లంగుల ప్రసాద్‌బాబు, గని ఉన్నారు. పట్టణంలోని 19 వార్డులో వైఎస్సార్ జయంతి వేడుకలు 19 వార్డ్ కౌన్సిలర్ అవ్వారు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ఎస్సీ,ఎస్టీ మానిటరింగ్ సభ్యులు యసారపు బాబు,సచివాలయం కనినర్ చేవురి చిన్న,19 వార్డ్ పార్టీ అధ్యక్షుడు యసారపు విజయ్‌కుమార్(బుజ్జి), నాయకులు అజయ్‌రెడీ, గొల్లపల్లి బాబీ, వంగర సీతారామయ్య, గుంటగని శివ, చంద్రపాటి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

అచ్చంపేటలో..

అచ్చంపేట: వ్యవసాయాన్ని పండుగ చేసిన మహోన్నత వ్యక్తి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని జెడ్పీటీసీ సభ్యులు తుమ్మా విజయప్రతాప్‌రెడ్డి అన్నారు. వైఎస్సార్ జయంతి పురస్కరించుకుని వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో స్థానిక వైఎస్సార్ విగ్రహానికి పలువురు నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేశారు. పార్టీ మండల కన్వీనర్ చిల్కా చంద్రయ్య మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా నిరుపేదలకు డాక్టర్ వైఎస్సార్ దేవుడయ్యారన్నారు. పులిచింతల ప్రాజెక్టు నిర్మించి సాగునీరు అందించిన నేతను ప్రజలు ఎన్నటికి మరువలేరన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ భూక్యా రజనీకృష్ణా నాయక్, వైఎస్సార్ సీపీ నాయకులు నెల్లూరి చంద్రబాబు, సుంకర శ్రీనివాసరెడ్డి, సొసైటీ అధ్యక్షులు రంగయ్య, మాజీ సర్పంచి తుమ్మా చిన్నపరెడ్డి, జిల్లా బీసీ సెల్ కన్వీనర్ సాతర్ల శ్రీనివాసరావు, టౌన్ పార్టీ కన్వీనర్, డాక్టర్ సమరం, సర్పంచి వీరబాబు, ఉప సర్పంచి జాని, దళిత నాయకులు సందెపోగు పున్నారావు పాల్గొన్నారు. మండలంలోని కొత్తపల్లి, తాళ్లచెరువు, రుద్రవరం, కోనూరు, కస్తల, వేల్పూరు, కొండూరు, మాదిపాడు, తాడువాయి, చల్లగరిగ, కోగంటివారిపాలెం, గ్రంధశిరి గ్రామాలలో వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలు వేసి నివాళులర్పించారు.

మహానేతకు ఘననివాళి

పెదకూరపాడు: మండల కేంద్రమైన పెదకూరపాడు బస్టాండ్ సెంటర్లో దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి శనివారం ఘనంగా నిర్వహించారు. తొలుత మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ బెల్లంకొండ మీరయ్య, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి కంకణాల శివాజీ, పార్టీ మండల అధ్యక్షుడు షరీఫ్, మండ పరిషత్ ఉపాధ్యక్షుడు బాషా, ఎంపీటీసీ బాజీ, ఎస్సీ సెల్ నాయకులు అచ్యుతరావు, యోహానుస్‌పాల్గొన్నారు. లగడపాడులో జయంతిని ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ ఈదా సాంబిరెడ్డి, వైఎస్సార్‌సీపీ జేసీఎస్ కన్వీనర్ ఎం.అనీల్, నాయకులు బి.కోటేశ్వరరావు, నరేంద్ర పాల్గొన్నారు.

మహనేత వైఎస్సార్‌కి ఘననివాళి

అమరావతి: మండల పరిధిలోని ధరణికోట పాత పంచాయతీ ఆఫీస్ సెంటర్‌లో శనివారం సాయంత్రం మహనేత వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో తొలుత వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కేక్‌కట్ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు కె. కోటేశ్వరరావు, ఎం.రాంబాబు,నారాయణ, ఎన్.నాగరాజు, హుసేన్, సరిపూడి శివయ్య, బిక్షమయ్య, కె.మత్తయ్య, దాసు పాల్గొన్నారు.

నకరికల్లు మండలంలో..

నకరికల్లు: మహనేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి రైతు బాంధవునిగా అన్నదాతల గుండెల్లో చెరగని ముద్ర వేశారని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డి అన్నారు. మండలంలోని దేచవరం, రూపెనగుంట్ల, చాగల్లు, చీమలమర్రి, కండ్లకుంట, చల్లగుండ్ల, నకరికల్లు, గుండ్లపల్లి, నర్సింగపాడు, కుంకలగుంట, చేజర్ల తదితర గ్రామాల్లో మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఎం.అనూరాధ, జెడ్పీటీసీ సభ్యుడు జూనెబోయిన హరీష్, వైస్ ఎంపీపీలు మేడం ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, దూదేకుల హుసేన్‌బీ బాషా, మండల కో–ఆప్షన్ సభ్యుడు డాక్టర్ షేక్ హుసేన్, అనుబంధసంఘాల అధ్యక్షులు మస్తాన్‌వలి పాల్గొన్నారు.

రాజుపాలెం మండలంలో..

రాజుపాలెం: మండలంలోని గణపవరం పంచాయతీ కార్యాలయం వద్ద మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి ఎంపీపీ తేలుకుట్ల రాజేశ్వరీ చంద్రమౌళి, అభివృద్ధి కమిటీ ,ఛైర్మన్ మర్రి సుబ్బారెడ్డి, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేశారు. రాజుపాలెం ఆర్అండ్ఆర్ సెంటర్‌లోని మహానేత విగ్రహానికి సర్పంచి పులిబండ్ల అశోక్, జీడీసీఎంసీ డైరెక్టర్ పాలువాయి ఆదినారాయణ, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించి కేక్ కట్‌చేశారు. అనుపాలెంలో సర్పంచి సానికొమ్ము వెంకటసుబ్బమ్మ శ్రీనివాసరెడ్డి, బ్రాహ్మణపల్లిలో ఎంపీటీసీ సభ్యుడు బత్తుల సాంబశివరావు, సర్పంచి ఓర్సు వెంకటపతి, అంచుల వారిపాలెంలో సర్పంచి అంచుల రామాంజనేయులు పాల్గొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి మండల కన్వీనర్ ఏపూరి శ్రీనివాసరావు, జెడ్పీటీసీ సభ్యుడు దొంతిరెడ్డి సునీతా శ్రీనివాసరెడ్డి, ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులు అర్పించి కేక్ కట్‌చేశారు. ఇనిమెట్ల, రెడ్డిగూడెం, నెమలిపురి గ్రామాల్లోని నాయకులు మహానేత జయంతిని ఘనంగా నిర్వహించారు.

ముప్పాళ్లలో..

ముప్పాళ్ల: మండలంలో వైఎస్సార్ జయంతి ఘనంగా నిర్వహించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద కేక్ కట్ చేసి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ వైస్ ఎంపీపీ ఎంజేఎం రామలింగారెడ్డి, శిరిగిరిగోపాలరావు, మండల జేసీఎస్ కన్వీనర్ రెండెద్దుల వెంకటేశ్వరరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు ఎ.సాయిరెడ్డి, నక్కా శ్రీనివాసరావు, చక్కెరలక్ష్మీరెడ్డి, పీలాలక్ష్మయ్య,బ్రహ్మారెడ్డి, కోఆప్షన్ మెంబర్ అజ్గర్‌వలి పాల్గొన్నారు. కుందురువారిపాలెంలో సర్పంచి చయికం వెంకటప్పారెడ్డి, నాగార్జునరెడ్డి పాల్గొన్నారు. మాదలలో ఉపసర్పంచి సైదా, మాదల సొసైటీ అధ్యక్షుడు వెంకటరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు కానాల పుల్లారెడ్డి, ఎంపీటీసీ గోగుల అంజిబాబు, తిరుమలశెట్టి అయ్యప్ప, దమ్మాలపాటి బుజ్జి పాల్గొన్నారు. ముప్పాళ్లలో జరిగిన జయంతి వేడుకల్లో గ్రామ సర్పంచి సతీష్, షేక్‌రహంతుల్లా, వలి, జానీ, కృపారావు పాల్గొన్నారు. ఇరుకుపాలెంలో నాయకులు ఇంటూరి వీరయ్య, రామకృష్ణ పాల్గొన్నారు. దమ్మాలపాడులో నిర్వహించిన వేడుకల్లో మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ కళ్ళం శివరామిరెడ్డి, బీసీ సెల్ కన్వీనర్ గంజి శ్రీనివాసరావు, రుద్రవరంలో నిర్వహించిన వేడుకల్లో గ్రామ సర్పంచి ఆర్.వెంకటకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

బెల్లంకొండలో..

బెల్లంకొండ: మండలంలోని బెల్లంకొండ, నాగిరెడ్డిపాలెం, చంద్రాజుపాలెం, మాచాయపాలెం, పాపాయపాలెం, వెంకటాయపాలెం, ఎమ్మాజీగూడెం, నందిరాజుపాలెం, మన్నెసుల్తాన్‌పాలెం, న్యూచిట్యాల గ్రామాలలో జయంతి ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్‌కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ చెన్నుపురెడ్డి పద్మావెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బూదాటి మరియదాసు, అహ్మద్ పాషా, మర్రి ప్రసాదరెడ్డి, భద్రయ్య, ఆసుల జగన్, సర్పంచులు నరసింహానాయక్, బద్దూరి శేషిరెడ్డి, రమణారెడ్డి, సైదయ్య, సిరిపురం మేస్త్రీ, దరియా, మౌలాలి, వి.శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.



సత్తెనపల్లి వైఎస్సార్ సీపీ కార్యాలయంలో కేక్‌కట్ చేస్తున్న మంత్రి అంబటి రాంబాబు



వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న మంత్రి అంబటి రాంబాబు



క్రోసూరు మార్కెట్‌యార్డులో.. నివాళులర్పిస్తున్న చైర్మన్ ఈదా సాంబిరెడ్డి



ధూళ్శిపాళ్లలో అన్నసంతర్పణ చేస్తున్న దృశ్యం



అచ్చంపేటలో వైఎస్సార్ జయంతి కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



గణపవరంలో మహానేత విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీపీ తదితరులు



ముప్పాళ్లలో కేక్ కట్ చేస్తున్న దృశ్యం



బెల్లంకొండలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎంపీపీ

వైఎస్సార్ చిరస్మరణీయుడు

ఎమ్మెల్యే నంబూరు శంకరరావు



వైఎస్సార్ జయంతి వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే శంకరరావు

క్రోసూరు: పేద ప్రజలకోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేయటం ద్వారా పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహనీయుడు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. వైఎస్సార్ జయంతిని స్థానిక నాలుగు రోడ్ల సెంటర్‌లో వైఎస్సార్ విగ్రహం వద్ద శనివారం నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, భారీ కేక్ కట్ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో కనీవినీ ఎరుగని సంక్షేమ పథకాలు అమలు చేసిన దార్శనికుడు డాక్టర్ వైఎస్సార్ అని అన్నారు. వైఎస్సార్ మరణంతో రాష్ట్ర విభజనతో మనకు పూర్తిగా అన్యాయం జరిగిందన్నారు. చంద్రబాబు లాంటి వ్యక్తులు రాష్ట్ర విభజనకు కారణమయ్యారని ఆరోపించారు. దేవుడు మన కష్టాలు చూసి వైఎస్ రాజశేఖరరెడ్డి తనయుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మనకు అందించారన్నారు. వైఎస్‌జగన్ మోహన్‌రెడ్డి పాలన రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగుతుందని చెప్పారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి మల్లా చందమామ, వైఎస్సార్సీపీ మండల అధ్యక్షుడు వెలది అప్పారావు, జెడ్పీటీసీ సభ్యుడు షేక్ జమీలాగపూర్, అచ్చంపేట జెడ్పీటీసీ తుమ్మ విజయప్రతాప్‌రెడ్డి, క్రోసూరు ఎంపీపీ పి.కోటయ్య, ఏఎంసీ చైర్మన్ ఈదాసాంబిరెడ్డి, నారుశ్రీనివాసరెడ్డి, కాల్వపల్లి శ్రీనివాసరెడ్డి, అనుముల కోటిరెడ్డి, గార్లపాటి దాసు, తిప్పిరెడ్డి అప్పిరెడ్డి, పాశం శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

పేదవాడికి పెత్తందారులకి మధ్య యుద్ధం



లక్కరాజుగార్లపాడులో మాట్లాడుతున్న మంత్రి అంబటి రాంబాబు

సత్తెనపల్లి: రాష్ట్రంలో రానున్న ఎన్నికలు పేదలకు, పెత్తందారులకు మధ్య యుద్ధం అని, పేదవాడు గౌరవనీయంగా బతకాలన్నదే సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి లక్ష్యమని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి రాంబాబు అన్నారు. పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలం లక్కరాజు గార్లపాడులో వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతి శనివారం రాత్రి నిర్వహించారు. తొలుత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబటి మాట్లాడుతూ పేదలకు, పెత్తందారులకు మధ్య జరిగే యుద్ధంలో పేదలదే విజయమన్నారు. అత్యధిక శాతం మంది పేద ప్రజలు ఈ ప్రభుత్వానికి అండగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి నిమ్మకాయల రాజనారాయణ, సత్తెనపల్లి రూరల్ మండల పార్టీ కన్వీనర్ రాయపాటి పురుషోత్తమరావు, రాష్ట్ర రైతు సలహా మండలి సభ్యులు కళ్లం విజయభాస్కర్ రెడ్డి, ధూళిపాళ్ల సొసైటీ చైర్మన్ నలబోతు శివన్నారాయణ పాల్గొన్నారు.

రైతు బాంధవుడు వైఎస్సార్

క్రోసూరు: రైతుబాంధవుడు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని ఏఎంసీ చైర్మన్ ఈదా సాంబిరెడ్డి కొనియాడారు. శనివారం డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి రైతుభరోసా కేంద్రం, మార్కెట్‌యార్డు, వైఎస్సార్ విగ్రహాల వద్ద ఘనంగా నిర్వహించారు. రైతుభరోసా కేంద్రంలో డాక్టర్ వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ గార్లపాటిదాసు, గ్రామసర్పంచి మల్లా చందమామ, డాక్టర్ షరీఫ్, తిప్పిరెడ్డి అప్పిరెడ్డి, అనుమల కోటిరెడ్డి, శాఖమూరి శ్రీనివాసరావు, పాశం శ్రీనివాసరెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు జమీలాగపూర్, నారు శ్రీనివాసరెడ్డి, ఎంపీపీ పి.కోటయ్య పాల్గొన్నారు.



ధరణికోటలో.. మహానేత చిత్రపటం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం



సత్తెనపల్లి ఏరియా వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న మంత్రి అంబటి రాంబాబు



లగడపాడులో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



రామకృష్ణాపురం గురుకులంలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులతో మంత్రి అంబటి

పాడిపరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం కృషి

- మంత్రి అంబటి రాంబాబు
- వైఎస్సార్ పశువ్యాధి నిర్ధారణ ప్రయోగశాల ప్రారంభం



యంత్రాల పని తీరును తెలుసుకుంటున్న మంత్రి అంబటి రాంబాబు

సత్తెనపల్లి: వ్యవసాయ,అనుబంధ రంగమైన పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. పట్టణంలోని 13వ వార్డులోని ప్రాంతీయ పశు వైద్యశాల ఆవరణలో నూతనంగా నిర్మించిన వైఎస్సార్ పశువ్యాధి నిర్ధారణ ప్రయోగశాలను శనివారం ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ రైతాంగానికి, పశుపోషకులకు ఉపయోగపడేలా సంచార పశు వైద్య సేవ వాహనాలు కూడా అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. పాడి పరిశ్రమ రైతాంగానికి ఆర్థిక చేయూత ఇచ్చే విధంగా ఉంటుందన్నారు. రాష్ట్ర రైతు సలహా మండలి సభ్యులు కళ్లం విజయభాస్కర్ రెడ్డి, వైస్ చైర్మన్ షేక్ నాగూర్ మీరాన్, బండి మల్లికార్జున్ రెడ్డి, మండల నాయకులు షేక్ యలవర్తిపాటి ఈసా, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి కె.కాంతారావు, సత్తెనపల్లి ,రాజుపాలెం, పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్‌లు డాక్టర్ మంగూ శ్రీనివాసరావు, డాక్టర్ జి.వీరయ్య పాల్గొన్నారు.

జగనన్నది దార్శనిక పాలన



దొడ్లేరులో సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తున్న ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

దొడ్లేరు(క్రోసూరు): ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పేదలకు అండగా నిలిచారని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. క్రోసూరు మండలం దొడ్లేరు -1 సచివాలయ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శనివారం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం నాలుగేళ్ల పాలనలో అందించిన సంక్షేమం, చేసిన అభివృద్ధి గురించి వివరించారు. సంక్షేమ వివరాలతో కూడిన కరపత్రాలు అందజేశారు. గ్రామంలో ఏమైనా సమస్యలునాయా అని అడిగి తెలుసుకున్నారు. స్థానికులు సూచించిన సమస్యలను అక్కడిక్కడే అధికారులతో చర్చించి పరిష్కరించాలని కోరారు. ఆయన మాట్లాడుతూ దొడ్లేరులో రూ.12 కోట్లతో అభివృద్ధి పనులు చేసామని, రూ.20 కోట్లతో సంక్షేమ పథకాలు అమలు చేశామన్నారు. అంతర్గత రోడ్లు తొలుత గ్రామంలో డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి పురస్కరించుకుని వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి ముక్కు అంజలి, ఎంపీటీసీలు నాగయ్య, మీరావలి, ఆవుల అంకిరెడ్డి, సయ్యద్ అబ్దుల్‌రహీం, సయ్యద్ సైదా, సోముమస్తాన్‌రెడ్డి, నరిసింహారెడ్డి, షేక్ అల్లాబక్షు, మర్రి కోటిరెడ్డి, మర్రి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.